అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని సుద్దులం, కోరట్ పల్లి, మెంట్రాజ్ పల్లి గ్రామాల్లోని నర్సరీ, పల్లె ప్రకృతి వనంను వనమహోత్సం స్థలం, రైతు వేదిక, కంపోస్ట్ షెడ్, అవెన్యూ ప్లాంటేషన్, వనమహోత్సంను జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ కుమార్ గురువారం అకస్మీకంగా సందర్శించి తనిఖీ చేశారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలనా సేవ కేంద్రాన్ని, ఉపాధి హామీ కార్యాలయం, ఐకేపి కార్యాలయంలో స్కూల్ యూనిఫాంను తనిఖీ చేశారు. వివరాలను సంబంధిత శాఖ అధికారులను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని పలు సూచనలను సలహాలను అందజేశారు. కార్యక్రమంలో యంపిడిఓ రవీందర్, ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్, ఏపిఓ సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

వాహనాల తనిఖీ


తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని 161 జాతీయరహదారిపై జగన్నాథపల్లి వద్ద ఎస్సైరాములు ఆధ్వర్యంలో వాహనాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు పాత చాలాన్‌లను వెంటనే చెల్లించాలన్నారు. జాతీయ రహదారిపై ప్రయాణం చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడిపి ఇంటికి చేరుకోవాలని కోరారు. ద్విచక్రవాహనంపై ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు, కానిస్టేబుల్ సాయిశివ, హెూంగార్డ్ అంజి, రవిపోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సారూ.. హామీలు ఏమాయే?

- చాలీ చాలని వేతనాలు
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవు
- పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- రోడ్డున పడుతున్న అంగన్వాడీల కుటుంబాలు


అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర ప్రభుత్వం 65 ఏళ్లు నిండిన అంగన్వాడి ఆయాలు టీచర్ల పదవి విరమణ చేస్తున్న నేపథ్యంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అతి తక్కువగా ఇవ్వడంతో జిల్లాలోని అంగన్వాడి కుటుంబాలు సమ్మె బాట పట్టాయి. అంగన్వాడి కేంద్రాల్లో ఐదేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు విద్యాబుద్ధులు నేర్పించాల్సి ఉంటుంది. బాలింతలు, గర్భిణులకు సైతం పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఇతరాత్రా విధులను సైతం అంగన్వాడి టీచర్లు నిర్వహించారు.

గత సంవత్సరం విడుదలైన జీవో..

65 సంవత్సరాలకు పదవి విరమణ చేయాలని గత సంవత్సరం సెప్టెంబర్ ఐదున ప్రభుత్వం జీవో జారీ చేసింది.

చాలీచాలని వేతనాలతో...

అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు హెల్పర్ 65 సంవత్సరాలు నిండితే తప్పనిసరిగా పదవి విరమణ చేయాలని విధుల్లో కొనసాగడానికి వీలులేదని రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 30 నాటికి 65 ఏళు నిండిన టీచర్లు, హెల్పర్లను గుర్తించాలని జిల్లాస్థాయి అధికారులకు జూన్ 29న మెమో జారీ చేశారు. దీంతో విధులకు హాజరు కావద్దని చెప్పడంతో షాక్‌కై గురై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అంగన్వాడి కేంద్రాల ద్వారా చాలీచాలని వేతనాలతో సేవలు అందించిన తమకు గౌరవప్రదమైన పదవి విరమణ చేసే అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదవి విరమణ తర్వాత ఇచ్చే బెనిఫిట్స్ విషయంలో సైతం ప్రభుత్వ చర్యను నిరసిస్తూ ఉద్యోగ విరమణ పొందిన పలువురు టీచర్లు హెల్పర్లు ధర్నా చేపడుతున్నారు..

నెరవేరని హామీలు...

గత ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు లక్ష, హెల్పర్లకు 50వేలకు పెంచుతూ జీవోలో పేర్కొంది. ఈ జీవో వెలువడిన తర్వాత ఇతర సమస్యలతో పాటు పదవి విరమణ పొందిన టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష బెనిఫిట్స్ ఇవ్వాలని ఉంది. గతంలో 24 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కంచి సమ్మె చేపట్టారు. అప్పటి నాయకులు, అధికారులు బెనిఫిట్స్ పెంచుతామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించారు. ఆ తర్వాత శాసనసభ ఎన్నికల షెడ్యూలు రావడంతో హామీ నెరవేరలేదు. గత పార్లమెంటు ఎన్నికల్లో సైతం అంగన్వాడి ఉద్యోగులు నిర్విరామ సేవలు అందించారు. తెలంగాణలో కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు ఇవ్వడంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత జూన్ 7వ తేదీ ఐసిడిఎస్ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ధర్నా చేసిన ఎలాంటి స్పందన రాలేదు. కనీసం బెనిఫిట్స్ పెంచాలని కోరుతున్నారు.

జిల్లాలో 5 ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో...

జిల్లాలో ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో నిజామాబాద్ అర్బన్, రూరల్, ఆర్మూర్, బోధన్, భీంగల్‌లో సిడిపిఓ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలోని 1500 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు ఆయాలు విధులు నిర్వహిస్తున్నారు. వీరు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు బాలింతలకు, గృహిణిలకు సేవలు అందిస్తున్నారు. 65 సంవత్సరాలు నిండిన వారు పదవి విరమణ చేయాలని ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయాలు సుమారుగా 288, టీచర్లు 94 మంది రిటర్మెంట్ అయ్యారు. టీచర్లకు లక్ష ఆయాలకు 50 వేల చొప్పున ఇవ్వాలని గతంలో ఇచ్చిన జీవో ప్రకారం ప్రభుత్వం నిర్ణయించింది. అనేకమంది చిన్న పిల్లలకు సేవలు చేసి విద్యాబుద్దులు నేర్పిన తమను పట్టించుకోకపోవడం సరైనది కాదంటూ బెన్ఫిట్స్ ను పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టారు.

ఆర్మూర్ ప్రాజెక్టు పరిధిలో...

ఐసిడిఎస్ ఆర్మూర్ ప్రాజెక్టు పరిధిలోని 6 మండలాలతో పాటు బాల్కొండ, ముప్కాల్, మెండోరా, నందిపేట్, జక్రాన్ పల్లి మండలాలు ఉన్నాయి.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



అంగన్వాడి ఉద్యోగులకు రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి, పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలి. న్యాయమైన డిమాండ్లను సాధించే వరకు పోరాటం చేస్తాం.

పి చంద్రకళ, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు, ఆర్మూర్.

కుటుంబాలను ఆదుకోవాలి...



ఎన్నో ఏళ్ల తరబడి పనిచేసినందుకు ప్రభుత్వం ఆదుకోకపోతే రోడ్డున పడుతున్నాం. చిన్న పిల్లలకు ఎన్నో దశాబ్దాలుగా ఎన్నో రకాల సేవలు చేశాం. ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలి.

బట్టు లక్ష్మీబాయి. ఆయమ్మ, చేపూర్-3 సెంటర్


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్

జనాభాను నియంత్రించండి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్
- ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని గురువారం దుబ్బా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్న కుటుంబం చింతలేని కుటుంబం, కుటుంబ నియంత్రణ పాటిద్దాం, పెరుగుతున్న జనాభాను అరికడదాం, లాంటి నినాదాలు చేస్తూ వీధుల గుండా ర్యాలీ ద్వారా కలెక్టరేట్లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి చేరుకొని అక్కడ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా వల్ల ముఖ్యంగా వాతావరణ కాలుష్యం, భూ కాలుష్యం నీటి కాలుష్యం తో పాటు పోషకాహార లోపం, ఆహార ధాన్యాల కొరత, వ్యక్తిగత ఆరోగ్యం క్షీణించడం, సహజ వనరులను అదుపు లేకుండా ఉపయోగించడం, నిరుద్యోగ సమస్య, బీదరికం జీవన శైలి వ్యాధులు మొదలగునవి సంభవిస్తాయని అన్నారు. అందువల్ల జనాభాను నియంత్రించి ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందేలా కృషి చేయాలన్నారు. జనాభా దినోత్సవం సందర్భంగా ప్రతి పీహెచ్‌సీ పరిధిలో డివిజన్ల వారీగా అధిక జనాభా పై కుటుంబ సంక్షేమ, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రేపటి నుంచి జూలై 24 వరకు సర్వీస్ డెలివరీ పార్ట్నైట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పురుషులకు శాశ్వత కుటుంబ నియంత్రణ కోసం ఎన్ఎస్ వి శస్త్ర చికిత్స (వేసక్టమీ) శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. దానిలో భాగంగా 12 జూలైన ఆర్మూర్ సీహెచ్‌సీ, 16 ,18,23 జూలైన డిచ్పల్లి సిహెచ్‌సీ, జూలై20 న మోర్తాడ్ సిహెచ్సి నందు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని మూడు విభాగాల్లో లక్కీ డీప్ తీయడం జరిగిందన్నారు. మొదటగా ఒక సంతానం కలిగి శాశ్వత కుటుంబాన్నియంత్రణ అవలంభించిన డి.పద్మ యుపిహెచ్సి గౌతమ్ నగర్, ఐయుసిడి ఐదు సంవత్సరాల నుండి ఉపయోగిస్తున్న వారు పెద్ది మానస హసకొత్తూరు పిహెచ్‌సీ చౌటుపల్లి, అంతర తాత్కాలిక కుటుంబ నియంత్రణ ఇంజక్షన్ గత సంవత్సరం నుండి ఉపయోగిస్తున్న అనిత యుపిహెచ్సి పానుగల్లి కి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు పారితోషికం అందజేసినట్లు తెలిపారు. ఇంకా గత సంవత్సర కాలం నుండి కుటుంబ నియంత్రణ, సంక్షేమ కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు మెమోంటోలు అందజేశారు. ఇందులో భాగంగా బెస్ట్ సర్జన్‌గా డాక్టర్ రవీందర్ మెడికల్ ఆఫీసర్ జక్రంపల్లి, బెస్ట్ నర్సింగ్ ఆఫీసర్గా రాగిణి-సిహెచ్‌సి ఆర్మూర్, బెస్ట్ సూపర్వైజర్‌గా సిహెచ్ దేవపాల పీహెచ్సీ మాక్లూర్, బెస్ట్ ఏఎన్ఎం గా కె. అన్న పిహెచ్సి సాలూర, బెస్ట ఆశగా మంగత యూపీహెచ్సీ సీతారాం నగర్, బెస్ట్ హెల్త్ అసిస్టెంట్ గా పండరి పిహెచ్సి ఏర్గట్ల అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రమేష్, ఫ్యామిలీ ప్లానింగ్ సర్జన్ డాక్టర్ రవీందర్, ఎస్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు, ఏపిడమాల జస్ట్ డాక్టర్ వెంకటేష్, టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంతోష్, డిప్యూటీ డెమో బి గంగాధర్, డి హెచ్ఈ గస్ పూర్ వెంకటేశ్వర్లు, డిపిహెచ్ఎన్ఓ స్వామి సులోచన, హెచ్ఈవోస్ నాగరాజు, సాయి వివిధ పట్టణ ఆరోగ్య కేంద్రాల నుండి విచ్చేసిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నగరంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ర్యాలీ

- ఇతర మార్గాల ద్వారా ప్రయాణాలు కొనసాగించాలి
- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సూచన

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ర్యాలీ ఉన్నందున ప్రయాణికులు ఇతర మార్గాల ద్వారా ప్రయాణాలను కొనసాగించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సూచించారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. నగర ప్రజలు శుక్రవారం మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 7 వరకు ఇస్కాన్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థ తరపున శ్రీ జగన్నాథ రథయాత్ర జరుపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ రథయాత్ర కంటేశ్వర్ టెంపుల్ మొదలుకొని ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్, తిలక్ గార్డెన్, గవర్నమెంట్ హాస్పిటల్, సాయి రెడ్డి పెట్రోల్ పంప్ (మమత సర్కిల్) గాంధీ చౌక్, నెహ్రూ పార్క్, పెద్ద బజార్, ఆర్ ఆర్ చౌరస్తా, పూలాంగ్ చౌరస్తా చివరిగా విజయ లక్ష్మి గార్డెన్ (వినాయక నగర్) చేరుకొని ర్యాలీ ముగుస్తుందని తెలియజేశారు. కావున నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించి పైసూచించిన మార్గాలు తప్ప వేరే ఏ ఇతర మార్గాల ద్వారా తమ యొక్క ప్రయాణాలు కొనసాగించాలని ట్రాఫిక్ పోలీస్ నిజామాబాద్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.

కీచక ఉపాధ్యాయుడు అరెస్టు

- మరో 9 మందిపై కేసు
- బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ
- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-బాన్సువాడ (నసూరుల్లాబాద్)

విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడుతున్న కీచక ఉపాధ్యాయుడుని అరెస్టు చేసి ఆయనకు సహకరించిన మరో 9 మందిపై కేసు నమోదు చేసినట్టు బాన్సువాడ డీఎస్పీ, టీ, సత్యనారాయణ, సీఐ టౌన్ ఏం కృష్ణ గురువారం తెలిపారు. బుధవారం నవతెలంగాణ పత్రికలో కీచక ఉపాధ్యాయుడు అనే శీర్షిక ప్రచురితం కావడంతో జిల్లా అధికారులు స్పందించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లి విచారణ చేసిన కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మహిళలపై, మైనర్ బాలికలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొన్ని రోజుల క్రితం బాన్సువాడ మండలంలోని ఒక గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఒక వ్యక్తి, అదే పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ ఘటనపై గ్రామానికి చెందిన కొంతమంది మధ్యవర్తులు ప్రభుత్వ ఉపాధ్యాయుడికి, విద్యార్థిని తల్లిదండ్రులకు మధ్య రాజీ కుదిర్చారు. అనంతరం ఆలస్యంగా ఈ విషయం పోలీసులకు తెలియడంతో వారు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి సహకారంతో బాలిక, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఆ తర్వాత బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై సెక్షన్ 9,10 ఆఫ్ ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు ప్రభుత్వ ఉపాధ్యాయుడికి, బాలిక తల్లిదండ్రులకు మధ్య రాజి కుదిర్చిన 9 మంది మధ్యవర్తులపై కూడా సెక్షన్ 21 ఆఫ్ ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా పాఠశాలలో పనిచేసే ప్రదేశాల్లో, ఇతర చోట్ల మహిళలు, చిన్న పిల్లలపై వేధింపులకు పాల్పడితే తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, మధ్యవర్తులు రాజీకి ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎట్టికేలకు హనుమాన్ ఆలయ భూమి కౌలు వేలం

- 14.16 ఎకరాలకు రూ.8లక్షల 51 వేలు
- దక్కించుకున్న గ్రామ నివాసి గల్బేవార్ హనుమంత్

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని మేనూర్ గ్రామంలో గల హనుమాన్ దేవస్థానం భూమి సర్వే నెంబర్లు 148/1,148/2 ఈ రెండు సర్వే నెంబర్లలో మొత్తం 14 ఎకరాల 16 గుంటల భూమి ఉంది. ఈ భూమి కౌలు వేలంపాట నిర్వహించడంలో ఎన్నో ఆటంకాలు రావడం కౌలు వేలం పాట ఒకటి రెండుసార్లు వాయిదా పడింది.. ఈసారి వాయిదాలు పడకుండా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయడంతో గురువారం మేనూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో హనుమాన్ దేవస్థానం భూమి కౌలు వేలంపాట భారీ బందోబస్తు మధ్య నిర్వహించారు. ఈ వేలంపాటలో భారీ సంఖ్యలో కౌలుదారులు పాల్గొనగా దేవస్థానం భూమి కౌలు సాధించుకోవడానికి పోటీపడ్డారు. చివరిగా మద్నూరు గ్రామానికి చెందిన గల్బేవార్ హనుమంత్ రూ.8లక్షల 51వేలకు దక్కించుకున్నారు. ఈ వేలం పాట దేవస్థానం భూమి కౌలు ధర రికార్డులోకి ఎక్కింది. ఈ ప్రాంతంలో ఎకరాకు కౌలు 20 నుంచి 25 వేలు పలుకుతుంది. కానీ దేవస్థానం భూమి రూ.60 వేలకు ఎకరం చొప్పున వేలం పాట పాడింది. మేనూర్ హనుమాన్ దేవస్థానం భూమి లక్షల్లో పలకడంతో కౌలు దక్కించుకున్న హనుమంతుకు ప్రతి ఒక్కరు అభినందించారు. కార్యక్రమంలో సలాబత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్, దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల బాయి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని వివిధ ఆలయాల చెందిన అధికారులు, అర్చకులు, పోలీస్ బందోబస్తు మధ్య సాగింది. వేలంపాట పూర్తి కాగానే అధికారులు దేవస్థానం భూములను సందర్శించి కౌలు సాధించుకున్న హనుమంతుకు హద్దులు చూపించారు. ఆయన స్వాధీనంలో ఇస్తున్నట్లు ప్రకటించారు. మేనూర్ హనుమాన్ దేవస్థానం భూములు లక్షల్లో కౌలు వేలం పాట పాడడం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


వేలం పాటలో పాల్గొన్న కౌలుదారులు

ఏవో, ఏఈఓలు అందుబాటులో ఉండాలి

- ఈపాస్ ద్వారానే అమ్మకాలు జరగాలి
- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

నవతెలంగాణ-మద్నూర్

మండల వ్యవసాయ అధికారి, గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. ఎప్పటికప్పుడు పంటలు పరిశీలిస్తూ రైతులకు సలహాలు సూచనలు అందించాలని, ఫర్టిలైజర్ షాపుల్లో దుకాణదారులు ఈపాస్ ద్వారానే అమ్మకాలు జరపాలని తెలిపారు. మండలంలోని మెనూర్, పెద్దఎక్లార, మద్నూర్ గ్రామాల్లో ఎరువుల దుకాణాలను పరిశీలించారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి, ఈపాస్ ద్వారానే అమ్మాలని సూచించారు. రైతు వేదికలో స్థానిక వ్యవసాయ అధికారి, ఆయా క్లస్టర్ల ఏఈఓలతో సమావేశం నిర్వహించారు. సాగు చేస్తున్న పంటలను ఎప్పటికప్పుడు సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈఓలు ప్రియాంక, బాజన్న లక్ష్మణ్, సతీష్, నందేవ్, అనిల్, గజనన్, సంరిన్, సంయుక్త పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

- న్యాయవాదిపై పోలీసు దాడికి నిరసనగా

నవతెలంగాణ-కంఠేశ్వర్

సిద్దిపేట బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది రవి కుమార్‌పై స్థానిక అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమారెడ్డి భౌతిక దాడి చేయడంపట్ల తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు నిజామాబాద్ న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించి జిల్లా కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. న్యాయవాదిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి శోచనీయమని అన్నారు. కక్షిదారుని బెయిలులో జమానతు పేపర్లు సమర్పించడానికి వెళ్లిన సమయంలో కావాలని కాలయాపన చేయించడం ఒక నేరమైతే, వచ్చిన వెంటనే న్యాయవాదిపై మ్యాన్ హ్యాండిల్ చేయడం మరొక నేరమని తెలిపారు. న్యాయవాదిపై భౌతిక దాడి చేసిన పోలీసు అధికారి ఉమారెడ్డి వెంటనే సర్వీస్ నుండి సస్పెండ్ చేయాలని, సదరు అమానుష నేరంపై న్యాయవిచారన జరిపి చట్ట ప్రకారం శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాలపై ఇటీవల జరిగిన దాడుల దృశ్యం ప్రత్యేక న్యాయవాద రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని బాధ్యులైన పోలీస్ విధుల నుంచి తొలగించి వారిపై నమోదు చేయాలని అన్నారు. చట్టపర చర్యలు తీసుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిండం రాజు, సంయుక్త కార్యదర్శి వసంతరావు, కోశాధికారి దీపక్, లైబ్రరీ కార్యదర్శి కార్యవర్గ సభ్యులు మాణిక్ రాజ్, ఎర్రం విగ్నేష్, సీనియర్ న్యాయవాది ఎర్రం గణపతి, గొర్రెపాటి మాధవరావు, టి గంగాధర్, అల్గొట్ రవీందర్, శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు కవితా రెడ్డి, విశ్వక్సేన్ రాజ్, ఆరేటి నారాయణ, పులి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.


కోర్టు ముందు నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరుణ్

నేటి ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ అన్నారు. నేడు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్టు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ అన్నారు. గత ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్‌లను ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రూ.8000 కోట్లపైగా పెండింగ్‌లో ఉంచిందని విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రాక కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా స్కాలర్‌షిప్, రియంబర్స్‌మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మణికంఠ, నాయకులు సాయి, తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ నగర్‌లో వన మహోత్సవం


మొక్కలను నాటుతున్న సీఐ

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్‌నగర్‌లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవం నిర్వహించారు. 75వ వన మహోత్సవంలో భాగంగా గీత కార్మిక వృత్తి పరిరక్షణ కోసం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు చెందిన వరద కాలువ గట్టుపై 500 ఈత చెట్లను నాటి వాటిని పరిరక్షించనున్నట్లు ఎక్సైజ్ సీఐ స్టీవెన్సన్ తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ తహశీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై గంగాధర్, ఈజీఎస్ ఏపీవో ఇందిరా, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ- రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో హెచ్. శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు నీళ్ల చారు కాకుండా దాంట్లో తాజా కూరగాయలతో వంటలు చేయాలని వారిని ఆదేశించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

కాంతి హైస్కూల్లో పరిచయ కార్యక్రమం


పాల్గొన్న విద్యార్థులు, యాజమాన్యం ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం లోని పెర్కిట్ కాంతి హైస్కూల్ లో గురువారం ఫ్రెషర్స్ డే ప్రోగ్రాం "పరిచయ్"ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఘనం గా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం కూడా పాఠశాలపై నమ్మకంతో వందల సంఖ్యలో అడ్మిషన్స్ తీసుకున్న తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ నమ్మకం నిలబెట్టుకునే లాగా శ్రమిస్తామని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దారి వేస్తామని హామీ ఇచ్చారు. 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా ఐఐటి క్లాసెస్, కంప్యూటర్ కోడింగ్ మరియు రోబోటిక్స్ క్లాసెస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను కాపాడాల్సిన బాధ్యత అందరిది

- ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్


మొక్కలను నాటుతున్న ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వన మహోత్సవంలో భాగంగా గ్రామంలో నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని, మొక్కలను సంరక్షించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని కోనాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు నాటితే సరిపోదని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఒక్కటే పరిష్కారం అన్నారు. మొక్కలకు కంచెలను ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, పంచాయతీ కార్యదర్శి రజిత, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ మహిళా సంఘాల సభ్యులు,ు పాల్గొన్నారు.

డి. శ్రీనివాస్ అందరివాడు..

- నివాళులు అర్పించిన మున్నూరు కాపులు


నివాళులు అర్పిస్తున్న మున్నూరు కాపులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మాజీ పీసీసీ అధ్యక్షుడు, దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ అందరి వారని, ఆయన రెండు సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రి గా, రాజ్యసభ సభ్యునిగా పలు హోదాల్లో పనిచేసి అందరి హృదయాలను గెలుచుకున్న మహనీయుడని ఆయిన లేని లోటు తీర్చలేనిదని ఇందల్ వాయి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గుట్టా గంగాధర్ అన్నారు. గురువారం ఇందల్ వాయి మండల మున్నూరు కాపు మండల కమిటీ అద్వర్యంలో డి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మావేకం చేస్తూ అందరి హృదయాలను గెలుచుకున్నారని ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు గడ్కోల్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎల్ ఐ సి గంగాధర్, ఉంగరాల శ్రీనివాస్, సాంబార్ విఠల్,ప్రధాన కార్యదర్శి సాధు రవి, సహాయ కార్యదర్శి జల్లల శ్రీనివాస్, కోశాధికారిగా దొంతుల గంగాధర్, బైరయ్య,పులి సాగర్, ధర్పల్లి ప్రభాకర్, దర్శపు గంగమోహన్, శీలం పెద్ద రాజన్న, పాల్దే శ్రీనివాస్, సాయి రెడ్డి, దాశరథ్, శ్రావణ్, గట్టు కదారి, గోపు గోపాల్, న్యావనంది సాయిలు, మండల మున్నూరు కాపులు పాల్గొన్నారు.

తగ్గెల్లి ప్రాథమిక పాఠశాలలో

నవతెలంగాణ-బోధన్

సాలురా మండలంలోని తగ్గెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చార్టెడ్ అకౌంటెంట్ మత్తెశ్ రెడ్డి విద్యార్థులకు గురువారం సొసైటీ ఫర్ ఆల్ ఇన్ నీడ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 250 నోటు పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన సోదరుడు శౌరి రెడ్డి నోట్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసరి ధన్ రాజ్, పాఠశాల చైర్మెన్ లక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐదు ఇసుక టిప్పర్లపై కేసులు నమోదు

నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతం హస్గుల్ క్వారీ నుండి వేబిల్లులు లేకుండా ఓవర్ లోడ్ తో తరలిస్తున్న ఐదు ఇసుక టిప్పర్ లను మండల కేంద్రంలో స్థానిక యువకులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ మోహన్ రెడ్డి టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అధికలోడుతో టిప్పర్లు, లారీలు వెళ్లడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అధిక వేగంతో వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు టిప్పర్లను అడ్డుకున్నారు. పట్టుకున్న ఇసుక టిప్పర్ల వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక టిప్పర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్ పర్సన్‌గా

మానాల మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

అభినందనల వెల్లువలు
కార్పొరేషన్ చైర్మన్లకు శుభాకాంక్షలు ఎమ్మెల్యేలు, నాయకులు
జిల్లా నాయకుల సన్మానాలు


కంఠేశ్వర్ : మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, తదితరులు


డిచ్‌పల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి హైదరాబాద్ లోని సహకార యూనియన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్‌గా భాద్యతలు గురువారం తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి,బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ పార్లమెంటు బాధ్యులు జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, మాజీ ఎంపీ మధు యాష్కీ, గౌడ్, రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి,ఏ ఐసీసీ అబ్జర్వెర్ రోహిత్ చౌదరి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ హందాన్, అగ్రో ఇండస్ట్రిక్ చైర్మన్ కాసుల బాలరాజు, మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి,గడుగు గంగాధర్,నాగేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి,నిజామాబాద్ నగర అధ్యక్షులు కేశ వేణు, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు కొమురయ్య,బాల్కొండ సునీల్ రెడ్డి,ఆర్మూర్ వినయ్ రెడ్డి జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు వచ్చి మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇందుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన మీద నమ్మకంతో తనకు ఇచ్చిన సహకార రంగాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళతానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

నందిపేట్: తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మనాలా మోహన్ రెడ్డికి గురువారం నందిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్, గారు డీసీసీ జనరల్ సెక్రటరీ వై యస్ గంగాధర్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ డీసీసీ డెలిగేట్ దేవిదాస్ గౌడ్ ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఏడ్డిగారి నిఖిల్, నందిపేట్ మండల యువజన కాంగ్రెస్ పిరాజీ నాగరాజు పాల్గొన్నారు

మోపాల్/డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన మానాల మోహన్ రెడ్డి కి మరియు. తెలంగాణ రాష్ట్ర తెలంగాణ మౌలిక సదుపాయాల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నిర్మలా జగ్గారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇంకా రానున్న రోజుల్లో రాజకీయంగా ఇంకా ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి నాయకుడికి గుర్తింపు ఉంటుందని , జిల్లాలో స్థానిక సంస్థల పదవులను కూడా కచ్చితంగా కష్టపడ్డ ప్రతి నాయకుడికి ఇచ్చేలా చూస్తామని ఆయన తెలిపారు. ఆయనతోపాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పా గంగారెడ్డి పాల్గొన్నారు.

ముప్కాల్: తెలంగాణా రాష్ట్ర ఖనిజాల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్‌గా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా రాష్ట్ర కిసాన్ ఖేత్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ వెళ్లి వారికి అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో ముప్కాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు ముస్కు మోహన్, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షుడు బద్దం సాగర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, జైడి చందా రవి రెడ్డి తదితరులు ఉన్నారు.


ముప్కాల్ : మానాలను సన్మానిస్తున్న నాయకులు

మోపాల్: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షుడు యాదగిరి, మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బున్నే రవి ఆధ్వర్యంలో కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆమ్రాబాద్ రవి తదితరులు పాల్గొన్నారు.


మోపాల్: మానాలను సన్మానిస్తున్న నాయకులు

ఏర్గట్ల: తెలంగాణ రాష్ట్రప్రభుత్వం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డిని, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్‌గా , మాజీ చీఫ్ విప్ ఈరవత్రి అనిల్ ను ఖనిజ వనరుల అభివృద్ధి చైర్మన్ గా నియమించడంతో ఏర్గట్ల మండల నాయకులు హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమా దేవరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు గడ్డం జీవన్, రవి రెడ్డి, మునీరోద్దీన్, రేండ్ల రమేష్, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, రొక్కెడ సంజీవ్, సున్నపు అంజయ్య, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తలు వహించాలి

- ప్రధానోపాధ్యాయులు సాయిలు


ఎడపల్లి : అవగాహన కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ-ఎడపల్లి

సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తలు వహించాలని ప్రధానోపాధ్యాయులు సాయిలు అన్నారు. ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధులు రాకుండా ఉండాలంటే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. అన్నం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, లేకుంటే చేతులకు అంటుకున్న సూక్ష్మజీవులు శరీరంలోకి వెళ్లి వ్యాధుల్ని కలుగజేస్తాయని తెలిపారు. అధిక జనాభావల్ల నష్టం వాటిల్లుతుందని, కావున జనాభాను నియంత్రించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనివల్ల వాతావరణ కాలుష్యం, ఆహార కొరత లేకుండా ఉంటుందని జీవశాస్త్ర ఉపాధ్యాయులు సంజీవ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఏఎన్ఎం మాధవి, రాజమణి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత వహించాలని పీహెచ్‌సీ సూపర్ వైజర్ సమాధానం తెలిపారు. మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాల లో గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగ ఈగలు, దోమలను దరి చేరనీయద్దని తెలిపారు. కార్యక్రమం లో ప్రాధనోపాధ్యాయులు జంగం అశోక్, ఆరోగ్య సిబ్బంది తేజస్వి జ్యోతి, ఆశాలు, టీచర్లు గౌతమి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగా రుణాల రెన్యువల్ నిలిపివేయాలి

నవతెలంగాణ-రెంజల్

రాష్ట్ర ప్రభుత్వం చిన్న సన్న కారు రైతులకు ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడంతో, బ్యాంకు అధికారులు గ్రామాలలో వెళ్లి బలవంతంగా రుణాలను రెన్యువల్ చేయాలని రైతులను నిలదీయడం మానుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ రైతుల రుణాలను రెన్యువల్ చేయాలని ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. దీనికి పూర్తి బాధ్యత బ్యాంక్ అధికారులు దేనిని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పుట్టినడిపి నాగన్న, పార్వతీ రాజేశ్వర్, వడ్డెన్న, ఎస్కే నసీర్, పెద్దులు, సాకలి సాయిలు, సిద్ధ పోశెట్టి, హైమద్, భీమ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రతి మహిళ తమ ఇంటి పరిసరాల్లో తప్పకుండా మూడు మొక్కలు నాటాలని మండల పంచాయతీ అధికారి సదాశివ్ అన్నారు. గురువారం మండలంలోని కోన సముందర్ గ్రామంలో వన మహోత్సవంలో బాగంగా గ్రామ మహిళ సమైక్య సంఘ సభ్యులకు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పంచాయతీ అధికారి సదాశివ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన వన వనమహోత్సవం విజయవంతం చేయాలని కోరారు. ప్రతి మహిళ తమ ఇంటి ప్రాంతాల్లో తప్పకుండా మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్, సిసి వర్గం శ్రీనివాస్, ఫీల్ అసిస్టెంట్ గోపాల్, కరోబార్ మోహన్, సిఏ బాలమణి, గ్రామ మహిళ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు రికవరీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్, వీరన్న గుట్ట తాండ గ్రామాలలో అక్రమ విద్యుత్తును వినియోగించుకున్న వారి ఇండ్లపై విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 20022-23 వ సంవత్సరంలో అక్రమ విద్యుత్తు వాడుకున్న వారి నుంచి అట్టి డబ్బులను రికవరీ చేయడం జరిగినది వారు పేర్కొన్నారు.

నాణ్యతలేని ఇసుకతో చేసే పనులను నిలిపివేయండి

- ఎంపీడీవో శ్రీనివాస్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట ఉన్నత పాఠశాలలో చేపట్టిన పనులను నాణ్యతలేని ఇసుకతో చేయకూడదని, వెంటనే పనులను నిలిపివేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. బుధవారం వీరన్న గుట్ట గ్రామస్తులు నాణ్యతలేని ఇసుకతో పనులు జరిపిస్తున్నారని ఆరోపణలు రావడంతో ఆయన పాఠశాలను సందర్శించి కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. ఇసుకలో మట్టి ఎక్కువగా ఉన్నందున వేరే ఇసుకను తీసుకువచ్చి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. దీంతో కాంట్రాక్టర్ వేరే ఇసుకను తీసుకువచ్చి పనులను పనులను ప్రారంభించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న విద్యార్థిని తండ్రి

నవతెలంగాణ- బోధన్

సాలూర మండల కేంద్రంలోని దళితవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం బీటెక్ విద్యార్థిని లింబూరు తేజస్విని పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ.. పుట్టినరోజు సందర్భంగా ఎందరో వధా ఖర్చులను చేస్తారని, ఇలా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం వినియోగిస్తే సమాజానికి ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు సహాయం చేయడం, సమాజ సేవ లాంటివి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బీనాకుమారి, పాఠశాల కమిటీ చైర్మన్ రాజమణి, నవతెలంగాణ జర్నలిస్ట్ లింబూరి లక్ష్మణ్, ఐసిడిసీఎంఎస్ డైరెక్టర్ రాజా గౌడ్, స్వామి గౌడ్, సరిడే సాయిలు, రాహుల్ లక్ష్మణ్, యాదు, సుభాష్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. ఐదవ టౌన్ ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని 80క్వాటర్స్‌కు చెందిన సుమన్(28), గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. తల్లితో గొడవ జరిగేది. దీంతో ఆమె రేణుకా నగర్‌లో ఉంటున్న తన కూతురు ఇంటికి వెళ్ళిపోయింది. అప్పటి నుంచి సుమన్ ఒక్కడే ఇంట్లో నివసిస్తున్నాడు ఈ క్రమంలో రెండు రోజుల క్రితం వినయ్ అనే వ్యక్తితో గొడవ పడ్డాడు. ఇది స్థానికులు గమనించి వారి ఇరువురిని మెప్పించి బెదిరించారు. ఈ మేరకు బుధవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలియజేశారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని లింబాద్రిగుట్ట వద్ద గల సర్వే నెంబర్ 882 లోని అసైన్డ్ భూమిలో చేపడుతున్న నిర్మాణాలను ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లెల లక్ష్మణ్ గురువారం తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. అసైన్డ్ భూమిలో వ్యాపార మడిగెలు, రేకుల షెడ్డులు అక్రమంగా నిర్మిస్తున్నారని కనుక ఇట్టి నిర్మాణాలపై ఆపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను కోరారు. ఇట్టి విషయం జిల్లా కలెక్టర్ కు, సిడిఎంఏ రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు లక్ష్మణ్ తెలిపారు.

యువకుని అదృశ్యం


చంద్రకాంత్ (ఫైల్)

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు అదృశ్యమైనట్లు ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ విజయ్ బాబు గురువారం తెలిపారు. నగరంలోని ఇస్లాంపుర కాలనీకి చెందిన 27 సంవత్సరాల చంద్రకాంత్ కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. ఈ క్రమంలో 15-05-2024 నాడు హైదరాబాద్ వెళుతున్నాను అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లాడు. మళ్లీ ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబీకులు వెతికినా ఆచూకీ దొరకలేదు. ఈనెల 10న ఒకటో పోలీస్ స్టేషన్ నిజామాబాద్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అదృశ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు 8712659837 నెంబర్ కు సమాచారం అందించాలని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

సెల్‌ఫోన్ అందజేత

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తన మొబైల్‌ను పోగొట్టుకున్న బాధితుడికి సెల్ ఫోన్ అప్పగించినట్లు ఎస్ఐ ఈ. సాయన్న గురువారం తెలిపారు. బాధితుడు రాము బోర్గం గ్రామానికి చెందిన వాడని తెలిపారు. తన సెల్ ఫోన్ పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఫోనును పట్టుకున్నట్లు ఆపరేటర్ గణేష్ తెలిపారు. సెల్ ఫోన్‌ను గురువారం అప్పగించినట్టు తెలిపారు.

ముగిసిన అక్యూప్రెషర్ చికిత్స శిబిరం

నవతెలంగాణ-బోధన్

గత వారం రోజులుగా లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో నిర్వహిస్తున్న ఆక్యుప్రెషర్ వైద్య శిబిరం గురువారం ముగిసింది. ఈ శిబిరంలో గత వారం రోజులుగా రోగులకు ఆక్యు ప్రెషర్ ఆయుర్వేద వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. గత వారం రోజులుగా 150 మందికిపైగా రోగులు హాజరై వైద్య పరీక్ష చేయించుకున్నారు. ఈ శిబిరంలో బిపి, మధుమేహం షుగర్ లాంటి వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. శిబిరం ముగిసిన సందర్భంగా గురువారం వైద్య సేవలు అందించిన వైద్యులను, కాలనీ పెద్దలను లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, లయన్స్ ఆచన్‌పల్లి అధ్యక్షులు రామకృష్ణ, వినాయక్‌నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సాయిలు, బోధన్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్ట్ బసవేశ్వరావు శ్రీనివాసరాజు, ముత్తయ్య శ్రీకాంత్, లక్ష్మీకాంత్‌రెడ్డి, చక్రవర్తి, శ్రీనివాస్‌రావు, పాల్గొన్నారు.

మండల నోడల్ అఫీసర్‌గా తిరుపతయ్య

నవతెలంగాణ-జుక్కల్



మండల నోడల్ అధికారీగా పెద్దఎడ్గి ప్రధానోపాద్యాయుడు తిరుపతయ్యను విద్యాశాఖ ఉత్తర్వులను గురువారం జారీచేసింది. ఈ సందర్భంగా హెచ్ఎం తిరుపతయ్య మాట్లాడుతూ.. నోడల్ అధికారిగా ఎంపిక చేసినందుకు విద్యావ్యవస్థలోని సమస్యల పరిష్కారం, ఉపాద్యాయుల క్రమశిక్షణ, విద్యనందించే విదానాలు, ఉపాద్యాయుల సమయ పాలన, నూతన విద్యావిదానం బోధన పైన దృష్టి సారించి మారుముల జుక్కల్ ప్రాంత పేద, బడుగు వర్గాల విద్యార్థుల విద్యనందించేందుకు కృషి చేస్తానని అభిప్రాయం వ్యక్తం చేసారు.

యువతలో నైపుణ్యాలను పెంపొందించాలి

- విద్యాసంచాలకులు రాజేందర్ సింగ్
- డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు

నవతెలంగాణ-బిచ్కుంద



యువతలో నైపుణ్యాలను పెంపొందించాలని విద్యాసంచాలకులు రాజేందర్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న జాతీయ విద్యా విధానం-2020 జాతీయ సదస్సులు మొదటి రోజులో భాగంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసంచాలకులు రాజేందర్ సింగ్ మాట్లాడుతూ.. యువతలో నైపుణ్యాలను పెంపొందించి ప్రపంచ దేశాలకు భారతీయ యువతను అందిచవచ్చని, తెలంగాణ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలుగా ప్రారంభిస్తుందని తెలిపారు. ప్రపంచంతో పోటీపడే విధంగా ఇంజనీరిగ్ విద్య మాదిరిగా డిగ్రీ ఉండి క్యాంపస్ ప్లేస్మెంట్ పొందే విధంగా నైపుణ్యాలను పెంపందించు కోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్‌ను అభినందించారు. కళాశాల అభివృద్ధిలో భాగంగా అయినా సిపిడిసి మెంబర్లను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధిలో తాను ముందు ఉంటానని మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతానని విదేశాలలో మాదిరిగా హ్యూమన్ లైబ్రరీని ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఐసిఎస్ ఎస్ఆర్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సెమినార్లను నిర్వహించడానికి ముందుగా వచ్చే ప్రభుత్వ కళాశాలను మొదట ప్రాధాన్యం ఇచ్చి ఆర్థిక వనరులను అందిస్తామని, ఇవే కాకుండా భవిష్యత్తులో ఎలాంటి సెమినార్లు నిర్వహించిన ఐసిఎస్ఎస్ఆర్ కనిష్టంగా 8లక్షల నుంచి గరిష్టంగా 32 లక్షల వరకు కూడా ఫండ్స్ ఇవ్వడానికి అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో వక్తలు జాతీయ విద్య విధానంపై అవగాహనా కల్పించారు. సిపిడిసి మెంబర్స్ కళాశాల పూర్వ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, వివిధ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో రాణిస్తున్న విద్యార్థులు

- ఉపాధ్యాయుని ప్రోత్సాహంతో



ప్రశంసాపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, పోటీ పరీక్షలు అంటే భయాన్ని పోగొట్టి, విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే సదుద్దేశంతో 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా ఒలంపియాడ్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు తుమ్మ అమరేష్, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సూచన, సలహాలతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నారు. ఈ గణిత ప్రతిభా పరీక్షల్లో చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నివేదిత, సంయుక్త, రేవంత్, సాయిచరణ్‌లు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి ప్రశంసా పత్రం, పతకాలు సాధించారు. ఈ విద్యార్థులకు గణితంతో పాటు అర్థమెటిక్, రీజనింగ్‌లలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించి పరీక్షలకు సిద్ధం చేసిన పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు విజయగిరి రామకృష్ణను ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నదానాలు

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెలే హన్మంత్ షిండే, సతీమణి శోభ పెండ్లి రోజు సందర్భంగా గురువారం బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు పలు గ్రామాల్లో అన్నదానాలు, ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

వర్షాలు కురియాలని జలాభిషేకం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కోమటిపల్లి గ్రామంలో వర్షాలు కురియాలని గ్రామస్తులు గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి, హనుమాన్ ఆలయంలో గురువారం జలాభిషేకం చేశారు. శుక్రవారం శివాలయంలో మహా రుద్రాభిషేకం, హనుమాన్ విగ్రహాలకు సింధూర ధారణ, అన్నదాన కార్యక్రమం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని జల్లాపల్లి గ్రామంలో బుధవారం రాత్రి 11 గంటలకు పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.70,350 స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు పోలీసులు తెలిపారు.

పాము కాటుతో రైతు మృతి

నవతెలంగాణ-నిజాంసాగర్

మహమ్మద్ నగర్ మండలంలోని గిర్ని తండాలో గురువారం పంట పొలంలో పనిచేస్తుండగా రైతుకు పాము కాటు వేయడంతో మృతి చెందారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గిర్ని తాండకు చెందిన శంకర్(40) అనే రైతు తన పంట పొలంలో మధ్యాహ్న సమయంలో ఒడ్డుపై పని చేస్తుండగా గడ్డిలో ఉన్న పాము కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు శంకర్‌ను వెంటనే చికిత్స నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శంకర్ అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నట్టు స్థానికులు తెలిపారు. శంకర్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు.

డెంగ్యూ మలేరియాపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో డెంగ్యూ మలేరియాపై అవగాహన గురువారం కల్పించారు. ఈ వ్యాధులు రాకుండా తీసుకోవాలసిన జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కమలకర్‌రావు వడ్ల రాజేందర్, అంగన్వాడీ టీచర్ సునంద, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లు పరిశీలన

నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని పుల్కల్ గ్రామంలో రైతులు వేస్తున్న వరి పంట పొలాలను ఏడిఏ లక్ష్మీప్రసన్న గురువారం పరిశీలించారు. పంట పొలాల్లో వరి నాట్లు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఏడిఏ అవగాహన కల్పించారు. ముదిరిన నారు నాటుకోవలసి వస్తే పైన ఆకులు తుంచి వేసి నాటుకోవాలని, కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలో మాత్రమే వేసుకోవాలని, పైపాటుగా వేసుకోరాదని రైతులకు సూచించారు. రైతులు పలు సమస్యలను ఏడీఏ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి దయానంద్, రైతులు పాల్గొన్నారు.

పనులు గడువులోగా పూర్తి చేయాలి

- ఎంపీడీవో శ్రీనివాస్



మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్

పిపీవీ, ఏపీపీ, ఏడబ్ల్యూ పనులు గడువులోగా పూర్తి చేయాలని గ్రామస్థాయి ప్రత్యేక అధికారులకు మండపరిషత్ అధికారి శ్రీనివాస్ ఆదేశాలు జారి చేశారు. గురువారం మండలంలోని లొంగన్, బంగారుపల్లి, దోస్పల్లి గ్రామాలను ఎంపీడీవో సందర్శించారు. ఈ సందర్భంగా లొంగన్ గ్రామంలోని ఎంపిపీఎస్ పాఠశాలను సందర్శించి ఏపీపీ పనులను పరిశీలించారు. సమస్యల గురించి హెచ్ఎం నీలీమను అడిగి తెలుకున్నారు. గ్రామంలోని గల్లీలను పరిశుభ్రంగా ఉంచాలని, మురికి కాలువలను శుభ్రంగా ఉంచాలని జీపీ కార్యదర్శి అనురాధకు సూచించారు. అనంతరం దోస్పల్లి గ్రామంలో జీపీ సెక్రటరి జాదవ్ మనోహర్‌తో కలిసి జీపీ ఆవరణలోని ఖాలీస్థలంలో మొక్కలను నాటారు. అంగన్వాడీ, ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరుపట్టిక రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా బంగారు పల్లిలో జీపీ కార్యదర్శి సతీష్‌తో కలిసి బేటి బచావోవో.. బేటి పడావో బ్యానర్‌ను ఎపీడీవో చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో లొంగన్, బంగారుపల్లి, దోస్పల్లి గ్రామాల కార్యదర్శులు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, తదుతరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించండి

- గ్రామపంచాయతీల్లో మల్టీ పర్పస్ విధానంను రద్దుచేయాలి
- తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-కామారెడ్డి



ధర్నా చేస్తున్న కార్మికులు

గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్ అన్నారు. గురువారం వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. అనేక నెలలుగా జీతాలు రాక గ్రామపంచాయతీ కార్మికులు అవస్థలు పడుతున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వెంటనే జిల్లా అధికారులు ప్రభుత్వ అధినేతలు చర్యలు తీసుకొని పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 60 జీవో అమలు చేసి పిఆర్సి వర్తింపచేయాలని కోరారు. జిల్లా నాయకులు ఎ.ప్రకాష్ మాట్లాడుతూ.. జిల్లాలో అనేక మంది చనిపోయిన కుటుంబాలను జిల్లా, రాష్ట్ర అధికారులు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో వీధిన పడ్డాయని అన్నారు. కార్మికులకు శానిటేషన్ వస్తువులు, దుస్తులు ప్రతినెల రెగ్యులర్‌గా ఇవ్వాలని స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో అవి కూడా సకాలంలో అందించని అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ బి.కిషోర్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు జి.సురేష్, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) డివిజన్ నాయకులు ఆర్.దామోదర్, ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు వై.కిషోర్, మండల నాయకులు కె.గోపాల్, ఆర్.వెంకట్, పాటి రాజాం, సైదులు, లక్ష్మణ్, బాల్ రాజవ్వ, రాజమణి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-బిచ్కుంద



ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ దంపతులు

మండలంలోని వాజీద్‌నగర్ గ్రామ మాజీ సర్పంచ్ తోట అనూయ లక్ష్మీనారాయణ తన అనుచరులతో కలిసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో గురువారం చేరారు. ఎమ్మెల్యే దంపతులను గ్రామంలోని ప్రధాన వీధులు గుండా ఊరేగింపుగా భాజా భజంత్రీలతో టపాసులు పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ తోట అనూయ లక్ష్మీనారాయణ, మున్నూరు కాపు గ్రామ అధ్యక్షులు తోట చిన్నరాములు, తోట చిన్న సాయిలు, మైనార్టీ నాయకులు బేదుల్లా తన అనుచరగణం వంద మందితో పార్టీలోకి రాగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే రెండు లక్షల వరకు రైతుల పంట రణాలు మాఫీ చేయడానికి కసరత్తు ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధికి తను కృషి చేస్తానని ప్రతి గ్రామంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, పార్టీ డెలిగేట్ విట్టల్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ వెంకట్ రామ్‌రెడ్డి, ఆత్మకప్ష కమిటీ చైర్మన్ గంగాధర్, మాజీ ఎంపీపీ గుండాసాయన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో యువరైతు మృతి

నవతెలంగాణ-బోధన్

సాలుర మండలం సాలంపాడ్ గ్రామానికి చెందిన యువరైతు మారం రాంబాబు అలియాస్ రామ్మోహన్‌రెడ్డి (35) విద్యుత్‌షాక్‌తో మృతి చెందినట్టు ఎస్సై నాగనాథ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు ప్రతిరోజు తన పంట పొలానికి సాగునీరు పారించడానికి వెళ్తాడు.. అదే క్రమంలో గురువారం ఉదయం 4గంటలకు వెళ్లి మోటార్ ఆన్ చేయడానికి ప్రయత్నించగా విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అటువైపు వెళ్లిన తర్వాత మృతుడిని గుర్తించి అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఆయన కుటుంబీకులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారి సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారని ఆయన తెలిపారు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవు

- ప్రదనోపాధ్యాయురాలు శ్రీ లత



ఉపాధ్యాయులను సన్మానించిన సహోపాధ్యాయులు

నవతెలంగాణ-పిట్లం

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని రాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అన్నారు. గురువారం మండలంలోని రాంపూర్ (కలాన్) పరిధిలోని కుర్తి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శరణప్ప, కృష్ణమూర్తి, శ్రీదేవి, రాజేశ్వరిలు ప్రమోషన్‌లపై బదిలీ కావడంతో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ.. ఎంతోమంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే వారు ఉపాధ్యాయులేనని ఆమె కొనియాడారు. అనంతరం పాఠశాల కమిటీ, గ్రామ పెద్దలు టీచర్ల సేవలను గుర్తించి అభినందిస్తూ శాలువా, పూలమాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. కాగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వారి జ్ఞాపకార్థంగాను పాఠశాల విద్యార్థులందరికీ పరీక్ష అట్టలు, పెన్నులు, బహుకరించి కన్నీటి పర్యంతమయ్యారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ జెట్టి, సిబ్బంది నాగరాణి, విట్టల్ రావు, శ్యామాగౌడ్, ఇస్మాయిల్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సాయవ్వ, గ్రామ పెద్దలు అంజప్ప, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, అశోక్, ఆ ప్రాంత క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపాల్ ఠాకూర్, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పిప్రి శివారులో అధికారులు, నాయకులతో కలిసి గురువారం ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవన మనుగడకు చెట్లు ఉండాలని, ఊర్లలో కానీ పండ్ల చెట్లు, వేప చెట్లు ఎక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. చెట్లు నాటి వాటి సంరక్షణ కూడా చూసుకోవాలని అన్నారు. చెట్లు నరికితే జరిమానా విధించాలని తెలిపారు .కార్యక్రమంలో ఎంపీడీవో, సాయిరాం బీజేపీ మండల అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, సుంకం భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యందు నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రాధనో ఉపాధ్యాయులు రవీందర్, బిజెపి పట్టణ సెక్రెటరీ, కొండపురం చిన్నారెడ్డి గురువారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. పాఠశాలకు అవసరమైన పిఈ టి, ఆఫీస్ అటెండర్,, మూత్రశాలల , తరగతి గదుల కిటికీల , ప్రహరీ గోడ మరమ్మత్తు చేయించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు.

డబ్బులు ఇప్పించాలని కార్యదర్శిపై ఫిర్యాదు

నవతెలంగాణ-లింగంపేట్

సర్పంచ్‌గా ఉన్నప్పుడు గ్రామపంచాయతీలో వీధి దీపాలు ఏర్పాటు చేసిన డబ్బులు ఇప్పించాలని రాంపల్లి మాజీ సర్పంచ్ సాయిలు ఎంపీడీవోకు గురువారం ఫిర్యాదు చేశారు. 2019 నుంచి సర్పంచ్‌గా కొనసాగినప్పుడు గ్రామంలో రూ.87.775 ఖర్చుచేసి వీధి దీపాలు ఎల్ఈడి ఏర్పాటు చేశానన్నారు. సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులు రూ.57.775 చెల్లించారని మిగతా రూ.30 వేలు ఇవ్వాల్సిఉండగా ఇవ్వడం కుదరదని గ్రామ కార్యదర్శి అన్నారని తెలిపారు. పలుసార్లు మిగతా డబ్బులు ఇప్పించాలని కార్యదర్శిని వేడుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. నిరుపేదైన నేను సొంత డబ్బులు ఖర్చు చేసి ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేస్తే డబ్బులు ఇవ్వడానికి కార్యదర్శి నిరాకరిస్తున్నారని కొర్రీలు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎంపీడీవో స్పందించి రూ.30వేలు బిల్లు ఇప్పించి ఆదుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

కార్పొరేషన్ నూతన చైర్మన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-బాల్కొండ



మానాల మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్‌గా నియామకమై గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన మానాల మోహన్ రెడ్డిని హైదరాబాదులోని ప్రధాన కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ బాల్కొండ మండల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవి చేపట్టిన మానాల మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఈరవత్రి అనిల్ ను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ జావిద్ అలీ, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ యూనుస్, ముజీబ్, ఇంతియాజ్, ఇలియాస్, షేరు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖలో వనమహోత్సవం

- ఎల్లారెడ్డి సిఐ షాకీర్ అజ్మీర్



మొక్కలు నాటుతున్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ-లింగంపేట్

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాలలో ఈత మొక్కలు నాటడం జరిగిందని ఎల్లారెడ్డి ఎక్సైజ్ షాకీర్ అజ్మీర్ గురువారం తెలిపారు. శెట్టిపల్లి గ్రామ సమీపంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం చుట్టూ కాళీ మైదానంలో 1000 ఈత మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కలు వేపుగా పెరిగితే గీత కార్మికులకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఆర్థికంగా ఎదుగుదలకు చక్కటి అవకాశమని అన్నారు. నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాల్సిన బాధ్యత గీత కార్మికులపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ గౌడ్, సంఘం అధ్యక్షులు కిష్ట గౌడ్, క్షేత్ర సహాయకులు శివరాం, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, గౌడ కులస్తులు, కూలీలు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల సమస్యలు తీర్చడం అభినందనీయం


సన్మానించిన పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

గల్ఫ్ కార్మికుల సమస్యలు, అక్కడ చనిపోయిన వారి డెడ్ బాడీలను తెప్పిస్తూ సమస్యలు తీర్చడం అభినందనీయమని ఎన్నారై బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బట్టు స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి గ్రామానికి చెందిన సాయన్నను ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహ నాయుడు ఐదు రోజుల్లో భారత్‌కు రప్పించారన్నారు. ఇలా ఎన్నో డెడ్ బాడీలను తెప్పించాడని తెలిపారు. అంతేకాకుండా గల్ఫ్‌లో ఎవరికీ ఏ బాధ వచ్చిన నేనున్నా అంటూ ముందు నిలబడే మంచి వ్యక్తి అని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బీసీ సంక్షేమ జక్రాన్‌పల్లి మండల అధ్యక్షుడు జగడం రవి, గగ్గుపల్లి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లలో ఎరువుల విక్రయ కేంద్రాలు తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని ఏర్గట్ల,తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ లలో నిర్వహిస్తున్న ఎరువుల క్రయవిక్రయాల కేంద్రాలను గురువారం జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పాస్‌లో ఉన్న ఎరువుల బస్తాలను, భౌతికంగా ఉన్న బస్తాలను ఆన్లైన్ లో ధృవీకరించారు. ఎరువుల బస్తాలను ఖచ్చితంగా ఈ పాస్ మిషన్ ద్వారానే రైతులకు విక్రయించాలని, అలా కాకుండా నేరుగా అమ్మకాలు జరిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందులోభాగంగా ఏడీఏ కంపాటి మల్లయ్య , ఏఓ బద్దం లావణ్య, పీఏసీఎస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై నిర్విరామ పోరాటం చేస్తాం

- యుఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యారంగ సమస్యలపై నిర్విరామ పోరాటం చేస్తామని యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది సూరి అన్నారు. గురువారం డివిజన్ కమిటీ సమావేశం పట్టణంలోని సివిఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. 13 మందితో కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎం. జవహర్ సింగ్. సిద్దాల నాగరాజు. ఆఫీస్ బేరర్‌గా ఐదుగురిని ఎన్నుకున్నామన్నారు. నూతన కమిటీ మాట్లాడుతూ.. డివిజన్ ప్రాంతంలో నెలకొన్న ప్రభుత్వ విద్యారంగ సంస్థలపై నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వంపై పోరాడుతుందని అన్నారు. పట్టణంలోని ఎస్టి గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని లేదా ప్రత్యేకమైన పోరాటాలు యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిర్వహిస్తుందని తెలిపారు. ఇప్పటికే నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు గాని యూనిఫామ్స్ అందలేదన్నారు. బుక్స్ అందకుండా విద్యార్థులు ఎలా చదువుకునేది అని తక్షణమే ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు పరచాల, అలాగే ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనియెడల ఉద్యమాలు తప్పవని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా అభిషేక్, అరవింద్, సహాయ కార్యదర్శిలుగా విగ్నేష్ నాయక్, సుశీల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నీలకంఠేశ్వర్ ఆలయంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా కంఠేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంజయ్ ఆయురారోగ్యాలతో ఉండాలని దేశ ప్రజలకు సేవ చేసి మరిన్ని పేరు ప్రఖ్యాతలు పొందాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (కరీంనగర్ ఇంచార్జ్)అడ్లూరి శ్రీనివాస్, బాల్కొండ నియోజక వర్గం నాయకులు రుయ్యడి రాజేశ్వర్, కిషన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ భూషణ్, బోధన్ నియోజకవర్గం నాయకులు న్యావనంది గోపాల్, నిజామాబాద్ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ రాగి నారాయణ యాదవ్, బిజెపి నగర మాజీ అధ్యక్షులు యెండల సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

హైస్కూల్ నిర్మాణం పూర్తి చేయాలి

- పిడీఎస్‌యు



వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్ నిర్మాణం వెంటనే పూర్తిచేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ షబ్బీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా హైస్కూల్ నిర్మాణం చేపడుతున్నారని, హై స్కూల్ విద్యార్థులకు క్లాసులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షిఫ్టుల వారిగా నిర్వహిస్తున్నారని, సరిగ్గా క్లాసులు జరగడం లేదని, ఇటు హైస్కూల్ విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు సమయానికి రావడంలేదని, ఎంఈఓ అన్ని ప్రభుత్వ పాఠశాలను తనిఖీలు చేయాలని, బుక్స్, డ్రెస్సులు అందరికీ సకాలంలో ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా టాయిలెట్స్ నిర్మించాలని, మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు దేశెట్టి స్నేహిత్, వంశిట్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు రూ.4,116 జీవనభృతి ఇవ్వాలి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ- ఆర్మూర్

బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీలకు సంబంధించిన బీడీ కార్మికులకు 4116 రూపాయల జీవన భృతి ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియూ రాష్ట్ర కార్యదర్శి ఎం.ముత్తన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీలకు సంబంధించిన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షనులో ప్రకటించిన ప్రకారం జీవన భృతి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారు కోరారు. బీడీ పరిశ్రమ సరిగా నడవకపోవడం వల్ల కార్మికులు అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నారని, కావున వారికి 4,116 రూపాయల జీవన భృతి ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీన్ని అమలు చేయకపోతే ఇకముందు అందోళన కార్యక్రమాలకు పోనుకోవాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కే.రాజేశ్వర్, జి.అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకోం: ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సారంగాపూర్ ప్రభుత్వ హైస్కూల్‌లో రెండు రోజుల కింద ఎనిమిదోతరగతి చదువుతున్న సులోచన అనే విద్యార్థిని కరెంటు షాక్ తగిలి గాయలపాలైన విషయం తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా విద్యార్థిని ఇంటికి వెళ్లి పరామర్శించారు, అనంతరం పాపా తల్లితండ్రులతో కలిసి పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారికి ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు అర్బన్ లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభం అయ్యి నెల రోజులు గడుస్తున్న ఇంకా చాలా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు లేకపోవడం ప్రభుత్వానికి సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పైన దృష్టిపెట్టాలన్నారు, నిర్లక్ష్యంతో పిల్లలు ప్రాణాలు పోతే చూస్తూ ఊరుకోమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటాం అని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపిజిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ లక్ష్మీనారాయణ, ఇలా మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఖైజార్, ఆనంద్, పవన్, కృష్ణ, బాబీ, సారంగాపూర్ మండల బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- తహసీల్దార్‌కు వినతి


వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్‌లో గల అద్దె భవనాల్లో హాస్టళ్లను నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని టీజీవిపి విద్యార్థి సంఘ నాయకులు గురువారం బోధన్ తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతూ.. బోధన్ నియోజకవర్గంలో పలు సంక్షేమ వసతి గృహాలు కొన్నేళ్ల నుంచి అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారని, విద్యార్థులకు హాస్టల్లో సరైన మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. బోధన్‌లోని రాకాసిపేట్ ఎస్సీ బాలుర స్పెషల్ హాస్టల్ 2010నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనంలో కొనసాగిస్తున్నారు. గదిలో స్థలం సరిపోక విద్యార్థులు పాఠశాల గదుల్లో నిద్రిస్తున్నారని, దీంతో పది రోజులుగా బోరుల నుంచి నీరు రాకపోవడంతో మున్సిపల్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని అన్నారు. శక్కర్ నగర్ ఎస్సీ బాలురు హాస్టల్ ఆవరణలో వర్షపు నీళు నిలిచి విద్యార్థులకు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. పట్టణ కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ పాఠశాల కళాశాల బాలుర బాలికల 11 ఉండగా ఐదింటికి మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని తెలిపారు. కాబట్టి మిగతా వాటికి కూడా సొంత భవనం నిర్మించే విధంగా అధికారులు దృష్టిసారించాలని కోరారు. అలాగే రెంజల్‌లోని బీసీ బాలికల హాస్టల్ బాత్రూంల డోర్స్ సరిగా లేకపోవడం వాటర్ ప్లాంట్ చెడిపోయాయని, నవీపేట్‌లో ఎస్సీ బాలుర హాస్టల్‌ను పురాతన భవనంలో నడిపిస్తున్నారు. ఐదేళ్ల నుంచి పరుపులు సరఫరా కావడం లేదని వెంటనే హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు కోరారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు నాగేష్, నాయకులు శివ,లోకేష్ మన్మధ, ప్రసాద్, రామ్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అడవి భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవు

- ప్రజలు అధికారులు సహకరించాలి
- రేంజ్ అధికారి రవి మోహన్ భట్



నవతెలంగాణ-డిచ్‌పల్లి


ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అడవి భూములను ఎవరైనా కబ్జా చేసిన, అక్రమంగా చెటను నరికిన, ఇసుక తరలించిన, అటవీ జంతువులను వేటాడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ అన్నారు. గురువారం రేంజ్ కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. రేంజ్ పరిధిలోని ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం ఉంటుందని, రహదారులపై రాకపోకలు సాగించే వాహనదారులు వెనుక ముందు చూసు కుంటూ వెళ్లాలని రేంజ్ అధికారి రవి మోహన్ భట్ సూచించారు. ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో 20 నుంచి 30 వరకు చిరుతపులులు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇందల్ వాయి నుండి ధర్పల్లి, రామడుగు, యానంపల్లి, డిచ్పల్లి, సిర్నపల్లి, నల్లవెల్లి చంద్రయాన్ పల్లి నుండి దగ్గితో పాటు ఆయా గ్రామాలు, తండాలలో ఉన్నవారు, రహదారుల వెంట వచ్చిపోయే వాహనదారులు, ప్రజలు వెనుకముందు చూసుకుంటూ రాకపోకలు సాగించాలని సూచించారు. అడవిలో ఎలాంటి అనుమతులు లేకుండా వెళ్లవద్దని, ఫారెస్ట్ అధికారులు రేయింబవళ్ళు ప్రత్యేక నిఘా ఉంచారని, ఎవరైనా భూములను కబ్జా చేయడానికి పూనుకున్న, పచ్చని చెట్లు ఎదగకుండనే నరికిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడవుల సంరక్షణకు ప్రజలు అటవీ అధికారులు సహక రించాలని ఆయన కోరారు. అక్రమంగా ఇసుక, మొరం, చెట్లను నరికి తరలించిన, జంతువులను వేటాడిన ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేయాలని అన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

రోడ్లపై కేజ్ విల్ ట్రాక్టర్లు నడిపితే చర్యలు :ఎస్ఐ

నవతెలంగాణ-ధర్పల్లి

వర్షాకాలం సీజన్ ఉన్నందున మండలంలోని రైతు సోదరులు దుక్కులకు ఉపయోగించే కేజ్ విల్ ట్రాక్టర్లను రోడ్లపై నడపవద్దని ట్రాక్టర్ల యజమానుకలు ఎస్ఐ విక్రమ్ విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలతో ప్రభుత్వం వేసిన రోడ్డు చెడి పోయే అవకాశం ఉందని అన్నారు. దీని ద్వారా ప్రజా ధనం మనమే వృధా చేసిన వారమవుతామని గ్రహించాలని సూచించారు. వానకాలం సీజన్ కావున రోడ్లపై కేజివిల్ ట్రాక్టర్లు పట్టీలు లేకుండా తిప్పొద్దని, ఒకవేళ తిరిగితే చట్టపరమైన చర్యలు తీకుంటామని తెలిపారు. కేజీవిల్ ట్రాక్టర్ల ఓనర్లు, డ్రైవర్లు కేజీవీల్‌కు పట్టీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

మానాల మోహన్ రెడ్డికి డిసిసి ఉపాధ్యక్షుడు సన్మానం



నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మానాల మోహన్ రెడ్డికి హైదరాబాదులో గురువారం నిజామాబాద్ డిసిసి ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది ఆర్ దయాకర్ గౌడ్ సన్మానించి శుభాకాంక్షలు తెలియపారు.

టిక్కెట్ చార్జీపై 10 శాతం రాయితీ

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

టిజీ ఎస్ అర్టిసి బస్సులో దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణీకులు అప్, డౌన్ ఒకే సారి ముందస్తు రిజర్వేషన్ చేసుకున్నచో తిరుగు (డౌన్) ప్రయాణంలో టిక్కెట్ చార్జీపై 10 శాతం రాయితీ అని, అలాగే నెలవారి సీజన్ టిక్కెట్ (ఎంఎస్ టి) తీసుకొని 20 రోజుల బస్ చార్జీతో 30 రోజులు ప్రయాణించవచ్చు. ఎక్స్ ప్రెస్ నెలవారీ సీజన్ టికెట్ తీసుకున్నవారు 20 రూపాయలు అదనంగా చెల్లించినచో అదే రూట్లోని డీలక్స్ బస్సులో ప్రయాణించవచ్చును అని అర్టిసి ప్రయాణం సురక్షితం, సుఖవంతం! అర్టిసి బస్సులోనే ప్రయాణిద్దాం !! అని మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్న అర్టిసి అభివృద్ధికి తోడ్పడుదాం!! అని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జానిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

పత్రికల్లో వార్త వస్తే కేసులు.. లేదంటే కాసులు

- బదిలీ చేయిస్తా.. అంటూ ఏఎస్ఐకి బెదిరింపులు
- అక్రమ బియ్యం తరలిస్తున్న ఇద్దరిపై కేసు



నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలో యద ?చ్ఛగా అక్రమ బియ్యం వ్యాపారం సాగుతున్నా అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదని, ఒకవేళ పట్టుకున్న మాజీ వార్డు మెంబర్ మధ్యవర్తి త్వంతో మీకు సగం, నాకు సగం అనే ధోరణిలో కేసులు లేకుండా, మూడు పూలు ఆరు కాయలుగా సాగుతున్న తరుణంలో నవతెలంగాణలో ప్రచురించిన కథనానికి ఉన్నత అధికారుల అగ్రహానికి లోనయ్యారు. దీంతో పోలీసులు ఎట్టకేలకు అక్రమార్కులపై గురువారం కేసునమోదు చేశారు. బుధవారం రెండు మోపెడ్ వాహనాలపై అక్రమ బియ్యం తరలిస్తున్న మండలకేంద్రానికి చెందిన మొహసీన్, నాందేవ్‌లను పట్టుకున్న పోలీసులు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. వారి వద్దనుండి రెండు మోపెడ్ వాహనాలు, మూడున్నర క్వింటాళ్ల బియ్యం పట్టుకొని కేసునమోదు చేసినట్లు తెలిపారు. కాగా ఈ విషయంపై అక్రమార్కుల్లో ఒకరు ఏకంగా ఏఎస్ఐని 'నిన్ను బదిలీ చేయిస్తా.. ఏమనుకుంటున్నావ్.. పెద్దలతోనే సత్సంబంధాలు ఉన్నాయి.. నువ్వేమి చేయలేవు'.. అంటూ బెదిరిస్తున్నారంటే, వీరి ఆగడాలు ఎంత మితి మీరిపోయాయో అర్థమవుతుంది. నిన్నగాక మొన్న మండలంలోని దుబ్బాక గ్రామంలో ఒ అక్రమ వ్యాపారి, బియ్యం బస్తాలతో వాహనంపై రెడ్ హ్యాండెడ్‌గా దొరుకగా, సదరు వార్డు మెంబర్ స్టేషన్‌లో కూర్చొని మరీ, కేసును బయటకు రాకుండా అక్కడి కక్కడే మూసేసినట్లు తెలిసింది. మండలంలోని కొందరు రైస్ మిల్లర్లు బియ్యాన్ని వీరి వద్ద కొనుగోలు చేసి వాటినే రీసైక్లింగ్ చేసి సొమ్ము చేసుకుంటూ మరోపక్క ప్రభుత్వం ఇచ్చిన సన్నపు వరిని బియ్యంగా మార్చి మార్కెట్లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏదేమైనప్పటికి పోలీసులు మధ్యవర్తిత్వం లేకుండా అక్రమార్కులపై కొరడా ఘులిపించాలని ప్రజలు కోరుతున్నారు.

చైర్మన్‌లను సన్మానించిన పద్మశాలి సంఘం ప్రతినిధులు


సన్మానిస్తున్న పద్మశాలి సంఘం ప్రతినిధులు

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను గురువారం హైదరాబాదులోని వారి ఛాంబర్ లో కలిసి సన్మానించినట్లు నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు. దాసరి.సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు, గుజ్జేటి.రాము,, ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కాండి.ధర్మపురి మాజీ కౌన్సిలర్ జో శ్రీనివాస్, చెల్మెల .రాజేందర్, నియోజక వర్గ పద్మశాలి సంఘం కోశాది కారి. దాసరి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: తెలంగాణా రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డికి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణా రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మానాల మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. బాల్కొండ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు నాయకులకు కార్పొరేషన్ పదవులు వరించడం పట్ల ఈ సందర్భంగా సుంకేట రవి హర్షం వ్యక్తం చేశారు.మానాల మోహన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, బుచ్చి మల్లయ్య, ఊట్నూరి ప్రదీప్, పూజారి శేఖర్, నల్ల గణేష్ గుప్తా, సల్లూరి గణేష్ గౌడ్, వేములవాడ జగదీష్, సుంకరి రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE MACT (II. ADDL. DISTRICT JUDGE) AT NIZAMABAD
O.P.No. 31 of 2024

Between:-
Penda Mahesh
..Petitioner
And
Shaik Ansar and others
..Respondents

To,
The Respondent No. 1 Shaik Ansar s/o Shaik Ali, aged major occu: Driver of the Lorry bearing No.TS-16-UB-6977 R/o H.No.1-1-58, Rakasipet, Bohan village and mandal, Dist. Nizamabad.

Take notice that the above named petitioner filed the above claim petition for grant of compensation under the provisions of 166 (a) of MV Act.. Several times notices sent to you returned unserved.

Now the case is posted on 31-07-2024 at 10-30 A.M. for your appearance. You are hereby required to appear before the court either in person or through a pleader falling which the matter will be deiced in your absence.

// BY ORDER OF THE COURT //
V. RAGHUVEER BHUPAL
Advocate,
Nizamabad, Cell: 98482 28606.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: AT NIZAMABAD
O. S. No. 123 of 2024

BETWEEN:-
Canara Bank, Shivaji Nagar-Branch, Nizamabad
...Plaintiff
AND
Sri. Satilya alias Sathla
....Defendant

To,
Defendant:
Sri. Safilya alias Sathla S/o Gobiram, aged. 65 yrs. Occ: Agriculture. R/o H. No. 3-7/4. Neral- Village, Gandhari- Mandal, Dist. Kamareddy.

Take notice that the above mentioned plaintiff filed a suit against you for recovery of amount of Rs. 17.86,680/- with future interest, several times summons/ notices were sent to you but you avoided to receive them and are returned unserved. Now the above case is posted to 01-08-2024 for your appearance. Therefore you are here by required to attend before the Hon'ble Prl. Junior Civil Judge at Nizambad on 01-08-2024 at about 10-30 A.M. in person or by pleader, failing which the above case will be heard and decided in your absence.

// BY ORDER OF THE HON'BLE COURT //
B. CHINNA REDDY
Advocate,
Flat No. 204, 8-Block Prashanthi Homes Srinagar Colony. Nizamabad
Mobile.no: 9848336334

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: AT NIZAMABAD
O. S. No. 113 of 2024

BETWEEN:-
Canara Bank, Shivaji Nagar-Branch, Nizamabad
..Plaintiff
AND
Sri. Sakki Bassi
...Defendant

To,
Defendant:
Sri. Sakki Bassi S/o Mangliya, aged. 36 yrs. Occ: Agriculture, R/o H. No. 3-45/2. Chadmal Village, Gandhari Mandal, Dist. Kamareddy.

Take notice that the above mentioned plaintiff filed a suit against you for recovery of amount of Rs. 9,89,451/- with future interest, several fimes summons/ notices were sent to you but you avoided to receive them and are returned unserved. Now the above case is posted to 01-08-2024 for your appearance. Therefore you are here by required to attend before the Hon'ble Prl, Junior Civil Judge at Nizambad on 01-08-2024 at about 10-30 A.M. in person or by pleader. falling which the above case will be heard and decided in your absence,

// BY ORDER OF THE HON'BLE COURT //
B. CHINNA REDDY
Advocate,
Flat No. 204, 8B-Block Prashanthi Homes Srinagar Colony, Nizamabad
Mobile no: 9848336334

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: AT NIZAMABAD
O. S. No. 124 of 2024

BETWEEN:-
Canara Bank, Shivaji Nagar-Branch, Nizamabad.
..Plaintiff
AND
Smt. Pulli Bai alias Gothi Pulyantha
...Defendant

To,
Defendant:
Smt. Pulli Bai alias Gothi Pulyantha W/o Chanda, aged. 60 yrs. Occ: Agriculture, R/o H.No. 2-70, Neral-Village, Gandhari- Mandal, Dist. Kamareddy.

Take notice that the above mentioned plaintiff filed a suit against you for recovery of amount of Rs. 14,88,962/- with future interest, several times summons/ notices were sent to you but you avoided to receive them and are returned unserved. Now the above case is posted to 01-08-2024 for your appearance. Therefore you are here by required to attend before the Hon'ble Prl. Junior Civil Judge at Nizambad on 01-08-2024 at about 10-30 A.M. in person or by pleader. failing which the above case will be heard and decided in your absence,

// BY ORDER OF THE HON'BLE COURT //
B. CHINNA REDDY
Advocate,
Flat No. 204, B-Block Prashanthi Homes Srinagar Colony, Nizamabad
Mobile - 9848336334

BEFORE THE HON'BLE PRESIDENT AND MEMBERS, DISTRICT CONSUMER COMMISSION, AT NIZAMABAD.
I.A. No. 153 of 2022
in
S.R. No. 108/2022

Between:-
Lingana Shridi Sai Prasad Goud S/o. Lingala Narayana, aged about 50 years, occupation private employee, R/o. H.No. 1-1-126/2, Vinayak Nagar, Nizamabad-503001. Cell No. 8885351972.
...Complainant
And
1. The Manager, Bhavithasri Chit fund private Limited., Branch Office 11-1-159/1, 2nd floor, Vidyuth Nagar, Armoor road, Nizamabad.
...Opposite Parties.

Whereas the Complainant has filed the above case against the Opposite Partic No.1 and 2 claiming interest on the balance amount of Rs. 1,53, 125/-along with interest @ 18% p.a. from January, 2018 till the date of realization and also claiming damages of Rs.2,00,000/- from the Opposite Parties.

The RESPONDENT No 1 namely The Manager, Bhavithasri Chit fund private Limited., Branch Office 11-1-159/1, 2nd floor, Vidyuth Nagar. Ammoor road, Nizamabad is hereby directed to appear before this Hon'ble Forum on 23-07-2024 at 10- 30 am. in person or through pleader failing which the matter will hoard and decided exparte.

Sd/-
Lingana Shridi Sai Prasad Goud,
Cell No. 8885351972.

ఐదు ఇసుక టిప్పర్లపై కేసులు నమోదు

నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతం హస్గుల్ క్వారీ నుండి వేబిల్లులు లేకుండా ఓవర్ లోడ్ తో తరలిస్తున్న ఐదు ఇసుక టిప్పర్ లను మండల కేంద్రంలో స్థానిక యువకులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ మోహన్ రెడ్డి టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అధికలోడుతో టిప్పర్లు, లారీలు వెళ్లడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అధిక వేగంతో వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు టిప్పర్లను అడ్డుకున్నారు. పట్టుకున్న ఇసుక టిప్పర్ల వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక టిప్పర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు



పట్టుకున్న ఇసుక టిప్పర్లు

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

నిజామాబాద్-కామారెడ్డి

శుక్రవారం | జులై 12, 2024 | www.navatelangana.com

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని గొడుగు మర్రి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని సున్నపు రాళ్ల తండాకు అన్నారం రోడ్డు నుంచి బీటీ రోడ్డు పనులను ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ రవినాయక్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల తండా వాసుల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని, సహకరించిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మద్దికుంట నర్సాగౌడ్, స్వామి గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చిన్న గంగారెడ్డి, ఎండి సల్మాన్, దయానంద్, పూజారిరాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిస్ సాంగ్వాన్



పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ - కామారెడ్డి

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిస్ సాంగ్వాన్ వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, ఆర్డబ్ల్యూఎస్, ఈడబ్ల్యూఐడిసి, టీజీ ఎమ్ ఐడిసి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు, డిడబ్ల్యుఓ, డిఇఓ, సీపీఓలతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా చేపట్టిన నూతన నిర్మాణాలు, రిపేర్ల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలతో పాటు ఎస్డిఎఫ్, డిఎంఎఫ్టి, సిడిపి తదితర నిధులతో ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బి, ఆర్డబ్ల్యూఎస్, టి జి ఇడబ్ల్యు ఐడిసి, టీఎస్ ఐడీసీ, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల ద్వారా రోడ్లు, వివిధ శాఖల భవనాల నిర్మాణాలు, కాళేశ్వరం ఇతర ప్రాజెక్టుల పెండింగ్ పనులు, మెడికల్ కాలేజ్, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం, అంగన్వాడి భవనాల అభివృద్ధి, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి, మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా, నేషనల్ హైవే పెండింగ్ పనులు తదితర అన్ని నిర్మాణ పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపట్టిన పనుల పురోగతి నెమ్మదిగా ఉందని ఆ శాఖ అధికారులు పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి వీడ్కోలు

- కంట తడి పెట్టిన విద్యార్థులు



ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న టీచర్లు, ముస్లిం సంఘం నాయకులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఉర్దూమీడియం స్కూల్‌లో టీచర్స్ వీడ్కోలు సభను ఉపాధ్యాయులు, ముస్లిమ్స్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ స్కూల్ లో 12 సంవత్సరాలనుండి ఊరి పిల్లలకు విద్యను నేర్పించ్చిన గురువు మీర్ ఫారూక్ అలీ, టీచర్లకు శాలువా కప్పి, మెమోంటో అందించి సత్కరించారు.అలాగేస్కూల్ కు అభివృద్ధి విషయ లో అహర్నిశలు కృషి చేసిన నజీర్ మహమ్మద్‌ను స్కూల్ యాజమాన్యం మరియు ముస్లిమ్స్ సంఘం వారు శాలువా, మెమోంటోతో సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ముఖ్య అతిథి జ్యోతి, మాజీ కోఆప్షన్ మెంబెర్ అబ్దుల్ మజీద్, మాజీఎస్ఎంసీ చైర్మన్ నజీర్ మహమ్మద్, ముస్లిమ్స్ సంఘం వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్, హెడ్ మాస్టర్ మిర్జా హాసన్ బేగ్ సార్ , అతిఖ్ సార్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి 'లక్ష అవార్డు'



లక్ష అవార్డు అందుకుంటున్న సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి లక్ష అవార్డు వచ్చినట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్రమోహన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవార్డును జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్ చేతులమీదుగా ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రి సూరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్‌కు అందజేశారన్నారు. ఆస్పత్రి సిబ్బంది అన్ని విధాలుగా కృషి చేయడం వల్లనే ఈ అవార్డు పొందగలిగామని తెలిపారు. ఇలాంటి అవార్డులు మరిన్ని పొందడానికి అంకితభావంతో పని చేస్తూ ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి డిప్యూటీ డిఎంహెచ్ఓ శోభారాణి పాల్గొన్నారు.

డిగ్రీ వన్ టైమ్ ఛాన్స్ బ్యాక్ లాగ్ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ లోని అనుబంధ కళాశాలల పరిధిలోని వన్ టైం ఛాన్స్ (సిబిసిఎస్) బిఏ, బీకాం, బీఎస్సీ, బిబిఏ కోర్సులకు ఐదవ, ఆరవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలు 10వ రోజున ప్రశాంతంగా జరిగాయి. గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ నిజామాబాద్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, ఎస్ఆర్ఎన్‌కె గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాన్సువాడ, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్మూరు లో జరిగిన పరీక్షకు ఉదయం 248 మంది విద్యార్థులకు 239 మంది విద్యార్థులు హాజరయ్యారు. 09 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 149 మంది విద్యార్థులకు 142 మంది విద్యార్థులు హాజరయ్యారని 07గురు విద్యార్థులు గైరాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెండింగ్ స్కాలర్షిప్‌లు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయికృష్ణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలే సాయికృష్ణ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా అధ్యక్షుడు సాయికుమార్‌తో కలిసి కలెక్టరేట్ ముట్టడి నిర్వహించినంతరం అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8214 కోట్ల స్కాలర్షిప్‌ను విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. వీరంతా స్కాలర్షిప్ రాక ప్రయివేట్ కళాశాలలు పెడుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచడంతో పాటు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ప్రభుత్వ స్పందించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, జిల్లా సహాయ కార్యదర్శి నితీష్, జిల్లా కమిటీ సభ్యుడు ఎల్ములై సాయినాథ్, నాయకులు కొట్రంగి కార్తీక్, భీంరావు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

- 15 రోజులుగా నిలిచిపోయిన సరఫరా
- తాగునికి ఇబ్బందులుపడుతున్న ప్రజలు

నవతెలంగాణ-కెరమెరి

రెండు వారాలుగా మండలంలో మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కారణంగా తెల్లవారుజామునే ప్రజలు చేతి పంపుల వద్దకు బారులు తీరుతున్నారు. బిందెడు నీళ్ల కోసం చేతిపంపుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుంది. వర్షాకాలం ప్రారంభం నుండి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కుమురంభీం జలాశయంలోకి మురుగు నీళ్లు (మట్టి నీళ్లు) వచ్చి చేరుతుంది. దీంతో పిల్టర్ బెడ్‌లో యంత్రాలు సక్రమంగా పని చేయక నీళ్లు ఫిల్టర్ కావడం లేదు. మిషన్ భగీరథ తాగు నీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని వివరణ కోరగా మొదటి వర్షాలకు వరద నీటిలో మట్టి వస్తుండడంతో నీళ్లు ఫిల్టర్ కావాని, అందుకు యంత్రాలు సక్రమంగా పని చేయక నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

విధులు బహిష్కరించిన బార్ అసోసియేషన్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సిద్దిపేటలో న్యాయవాది రవికుమార్‌పై ఎస్సై ప్రవర్తించిన దౌర్జన్య కాండను నిరసిస్తూ రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపులో భాగంగా ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ ముందస్తు బెయిల్ అంశంపై పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన అడ్వకేటుపై విచక్షణ రహితంగా దాడి చేసిన ఎస్సైపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాదుల మీద దాడి చేయడం సరైన విధానం కాదన్నారు. రవికుమార్‌కు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బార్ సీనియర్ న్యాయవాదులు ముక్త సురేష్, బోనగిరి సతీష్ బాబు, నికోడే రవీందర్, విద్యాసాగర్, రామకృష్ణ, వినయ్, రాజ్ కుమార్, గణపతి, సంజీవ్ పాల్గొన్నారు.

ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బెజ్జూరు

మండల కేంద్రంలో గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బండి సంజయ్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నేరెళ్ల సంతోష్, తంగేడి పల్లి విలేజ్, బెనికి శ్యాంసుందర్, ఓం ప్రకాష్ ఉన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

నవతెలంగాణ- కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరణ చేశారు. సిద్ధిపేటలో న్యాయవాది పై పోలీసుల దాడికి నిరసనగా కామారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. కామారెడ్డి అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా కోర్టు విధులను బహిష్కరించాలని తీర్మానించడం జరిగిందనీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోలా సంతోష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై పోలీసులు తరచూ దాడి చేయడం సమంజసం కాదని అడ్వకేట్ బార్ అసోసియేషన్ కామారెడ్డి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ వారి పై బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణకు మెమోరండం అందజేస్తామని అన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమల్లోకి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా దాడిని ఖండిస్తూ కోర్టు ప్రాంగణం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన బండారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చింతల గోపి, జగన్నాథం, అమృతరావ్, శ్యాం గోపాల్ రావ్, సిద్ధరాములు, మాయా సురేష్,రత్నాకర్ రావ్, నరేందర్ రెడ్డి,నరేష్ చంద్,నర్సింహా రెడ్డి, లైబ్రరీ సెక్రటరీ రజనీకాంత్, శ్రవణ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తాం

- కాగజ్‌నగర్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వినోద
- ఆరవ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల దీక్షలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక దీక్షలు ఆపే ప్రసక్తే లేదని అంగన్‌వాడీ టీచర్స్ సంఘం కాగజ్‌నగర్ అధ్యక్షురాలు వినోద అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరవధిక దీక్ష గురువారం ఆరవ రోజుకు చేరుకోగా ఆమె దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె ఆరవ రోజుకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు, హెల్పర్స్‌కు నష్టం కలిగించే జీఓ నెంబర్ 10ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని, దానిని రద్దు చేసే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.రెండు లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్షలు కల్పించాలన్నారు. ఇతర శాఖలో ఉద్యోగులవలె పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి త్రివేణి, కాగజ్‌నగర్ ప్రాజెక్ట్ కార్యదర్శి వై.అరుణ, రాజ్యలక్ష్మి, కృష్ణవేణి, విజయ కుమారి, శంకరమ్మ, సంధ్య, లక్ష్మి సులోచన పాల్గొన్నారు.

పోరు గ్రామాలకు బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి

నవతెలంగాసణ-కెరమెరి

కుమురం భీం పోరు గ్రామాలకు బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భీం పోరు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో అక్కడ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో ఐదేండ్లు బస్సు సౌకర్యం ఆసిఫాబాద్ నుంచి జోడేఘాట్ వరకు ఉండేదని తెలిపారు. రెండేళ్లుగా బస్సు నడపడం లేదని పేర్కొన్నారు. దీంతో మండల కేంద్రానికి రావాలంటే ప్రయివేటు వాహనాలలో రావాల్సి వస్తుందన్నారు. ఆటోల ద్వారా ఘాట్ రోడ్డులో ప్రయాణించడం ప్రమాదకరంగా మారిందన్నారు. వేసవిలో ఆటో బోల్తా కొట్టడడంతో పలువురు గిరిజనులు గాయపడ్డారన్నారు. 2019 వరకు రోజుకు రెండు పూటలు బస్సు సౌకర్యం ఉండేందని, కరోనా సమయంలో నిలిపివేసిన బస్సును నేటి వరకూ పున:ప్రారంభించకపోవడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్టీసీ డీఎం వెంటనే స్పందించి జోడేఘాట్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోరు గ్రామాల యువజన విభాగం అధ్యక్షుడు పెందూర్ రాజేశ్వర్, ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు సెడ్మకి తుకారాం, ఆత్రం లక్ష్మణ్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పుస్తక పఠనంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రూమ్ టు రీడ్ సంస్థ సహకారంతో జిల్లాలోని 45 స్కూల్ కాంప్లెక్స్‌ల క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకి రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యలో చదవడం, రాయడం ముఖ్యమైన ప్రాథమిక అంశాలని, తప్పనిసరిగా గ్రంథాలయ పుస్తకాలను ప్రతి పాఠశాలలో వినియోగించేలా కృషి చేయాలన్నారు. పాఠశాల టైం టేబుల్‌లో ఖచ్చితంగా ఒక గ్రంథాలయ పీరియడ్ ఉండాలని, విద్యార్థులతో క్రమం తప్పకుండా వర్క్ బుక్స్ పూర్తి చేయించాలన్నారు. ప్రతి పీరియడ్‌లో విద్యార్థులతో ధారాళంగా చదివించాలని సూచించారు. ఈ సంవత్సరం నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఒకటి, రెండు తరగతులకు డీకోడబుల్ వికాసం పుస్తకాలు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు చేరుకుంటూ నాణ్యమైన విద్యాను అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయబాబు, రూమ్ టూ రీడ్ సంస్థ జిల్లా లీడ్ జెన్నిఫర్ రాణి, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ హర్ష, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణలో భాగస్వామ్యం కావాలి

- జిల్లా వైద్యాధికారి తుకారాం బట్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జనాభా పెరుగుదలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా వైద్యాధికారి తుకారాం బట్ తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యాలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో రోజురోజుకు జనాభా విపరీతంగా పెరిగిపోతుందన్నారు. జనాభా నివారించడంలో ప్రతి ఒక్కరు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. కుటుంబ నియంత్రణలో బాధ్యత వహిద్దాం, తల్లి పిల్లల సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పరిరక్షిద్దాం అనే నినాదాన్ని అందరూ పాటించాలన్నారు. అధిక జనాభా వలన నిరుద్యోగం, దొంగతనాలు, పేదరికం ఇలాంటివి నిరంతరం పెరుగుతాయన్నారు. దేశంలో సంతానోత్పత్తి తగ్గుతున్నప్పటికీ అధికారిక లెక్కల ప్రకారం 2026 నాటికి 165 కోట్ల జనాభాకు పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి సుధాకర్ నాయక్, వైద్యులు సిద్దార్థ, సిబ్బంది ఉత్తం రాథోడ్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్


మండలంలోని రాస్పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు గురువారం ఉపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వరలక్ష్మి, ఏటుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని, మంచి ఫలితాలు తీసుకొచ్చారని వారి సేవలను కొనియాడారు. కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసే పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలన్నారు. ఏ పాఠశాలలో అయినా పనిచేసే ఉపాధ్యాయులకు గౌరవం లభిస్తుందని తెలిపారు. పదోన్నతి పొందిన సరస్వతి రావు, అన్నపూర్ణ, వనిత, బదిలీ ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, సునిత, ఝాన్సీలకు సన్మానం చేశారు. నూతనంగా గజ్జిగూడ పాఠశాలకు బదిలీ పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులకు మహిపాల్, కృష్ణవేణి, శిరీష, ఘనంగా స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో మోండయ్య, సుభాకర్, మహిపాల్, కృష్ణవేణి, శిరీషా, జయలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.

దొంగతనాల కేసుల్లో ఇద్దరి అరెస్ట్, రిమాండ్

నవతెలంగాణ-భీంగల్

నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ఆలయాలలో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను పట్టుకుని రిమాండ్ చేసినట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బాల్కొండకు చెందిన బట్టు సతీష్, ఆర్మూర్‌కు చెందిన చిట్యాల రాజు, రూపేష్‌లు ముఠాగా ఏర్పడ్డారు. వీరు నిజామాబాదు, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు ఆలయాల్లో దొంగతనానికి పాల్పడ్డారు. జూన్ నెలలో 11,12 అర్ధరాత్రి సమయంలో మండలంలోని గోనుగుప్పుల గ్రామంలో సేవాలాల్ గుడిలో దొంగతనానికి పాల్పడి బంగారు ఆభరణాలు దొంగలించారు. నిందితులను పట్టుకునేందుకు సిపి కల్మేశ్వర్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, భీంగల్ ఇంచార్జి ఎస్సై రాజశేఖర్, ఏఎస్సై చిరంజీవి తో రెండు బృందాలను ఏర్పాటు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం భీంగల్ నందిగల్లీ పోచమ్మ ఆలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంగా బట్టు సతీష్, చిట్యాల రాజు ను పట్టుకుని విచారణ చేయగా ఆలయాలలో దొంగతనాలకు పాల్పడినట్టు పోలీస్ విచారణ లో ఒప్పుకున్నారని తెలిపారు. వీరి ముఠా లోని సభ్యుడు రూపేష్ పరారిలో ఉన్న రూపేష ను పట్టుకుంటామని సీఐ పేర్కొన్నారు. పట్టుబడిన నిందితులు ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ తెలిపారు. వారి నుండి రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్‌న్లు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. దొంగలను పట్టుకోవడం లో ప్రతిభ చూపిన పోలీస్ బృందం సభ్యులను ఆర్మూర్ ఏసీపీ అభినందించారు.

డ్రగ్స్ వాడకం పర్యవసనాలపై అవగాహన



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, విద్యార్థులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలో గల వీఆర్కే జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వాడకం, పర్యవసానాలు, నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నుండి డిఎస్పి సోమనాథం హాజరై విద్యార్థులకు డ్రగ్స్ వాడకం తో జరిగే పర్యవసనాలను వివరించి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. తోటి మిత్రులు ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారని తెలిస్తే వారు వాటికి దూరంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పి నాగేశ్వరావు, కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, దేవనపల్లి ఎస్సై రాజు, కళాశాల డైరెక్టర్ జయపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.